RNI NO :Title-Code :-TELTEL02102

జర్నలిస్ట్ వార్త
తెలుగు దినపత్రిక
అనుక్షణం ప్రజలపక్షం...

సంపుటి - 1 సంచిక - 165 ఆదివారం 10 మార్చి 2024 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

మిస్ వరల్డ్-2024 గా
చెక్ రిపబ్లిక్ సుందరి క్రిస్టినా




4లో.

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా, మండల, కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను.
ఎడిటర్ : బిర్రు కరుణాకర్
Cell: 9701249103

# ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్

- ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్ ఇస్తామన్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- జూన్ 1వ తేదీ నుంచి కొత్త ఫిట్‌మెంట్ అమలవుతుందని వెల్లడి
- కొత్త పీఆర్సీతో ఆర్టీసీపై ఏడాదికి రూ.418 కోట్లకు పైగా అదనపు భారం పడనుందని వెల్లడి





**మార్చి9(జర్నలిస్ట్ వార్త):** ఆర్టీసీ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్ ఇస్తామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆయన శనివారం బస్ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ... జూన్ 1వ తేదీ నుంచి కొత్త ఫిట్‌మెంట్ అమలవుతుందని వెల్లడించారు. ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమం కోసం కొన్ని నిర్ణయాలు తీసుకోవాలని చూస్తున్నట్లు తెలిపారు. 2017లో నాటి ప్రభుత్వం 16 శాతం పీఆర్సీ ఇచ్చిందని... మళ్లీ ఇవ్వలేదని గుర్తు చేశారు. అందుకే ఈసారి 21 శాతం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. కొత్త పీఆర్సీతో ఆర్టీసీపై నెలకు రూ.35 కోట్లు... ఏడాదికి రూ.418 కోట్లకు పైగా అదనపు భారం పడుతుందన్నారు. ఈ నిర్ణయంతో తెలంగాణ ఆర్టీసీలోని 53 వేలకు పైగా ఉద్యోగులు ప్రయోజనం పొందనున్నారు. పొన్నం ఇంకా మాట్లాడుతూ... తమ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహాలక్ష్మి పథకం అమలు చేశామన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ ఈ పథకం విజయవంతంగా సాగుతోందన్నారు.

# ఎల్ఆర్ఎస్ ఫ్రీ గా చేయండి..

## లేదంటే ప్రజలకు క్షమాపణ చెప్పండి

### సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ




**మార్చి9(జర్నలిస్ట్ వార్త):** హైదరాబాద్ : ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి చార్జీలు లేకుండా ఎల్ ఆర్ ఎస్ పథకం కింద భూములను క్రమబద్ధీకరించేందుకు తక్షణమే మార్గదర్శకాలు విడుదల చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శనివారం సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ లేఖ రాశారు. ఈ సందర్భంగా ప్రస్తుత మంత్రులు గతంలో ఇచ్చిన వ్యాఖ్యలు, వాగ్దానాలను దృష్టిలో ఉంచుకుని ఎల్ఆర్ఎస్ అమలు చేయాలని, లేని పక్షంలో హామీలను తుంగలో తొక్కి మాయమాటలు చెప్పినందుకు ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఎల్ఆర్ఎస్ అంటే దోపిడీ అని చెబుతున్న మీరు.. నేడు ఎందుకు దోపిడీ చేస్తున్నారో వివరించాలన్నారు. ప్రతిపక్షంగా ప్రజల డిమాండ్‌ను తమ నిరసన కార్యక్రమం, వినతిపత్రాల రూపంలో ప్రభుత్వానికి అందించామన్న కేటీఆర్.. ప్రజల ఆకాంక్షల మేరకు ఉచితంగా ఎల్ఆర్ఎస్‌ను అమలు చేయాలన్నారు. ఈ మేరకు మార్గదర్శకాలు విడుదల చేయాలని.. కాంగ్రెస్ నాయకులు చేసిన హామీలు మాట్లాడిన మాటలను తన లేఖలో ప్రస్తావించారు.

# శబ్ద పరిమితులపై వివరాలివ్వండి

- హైదరాబాద్ నగరంలో శబ్ద పరిమితులపై వివరాలు కోరిన హైకోర్టు
- వెంటనే నివేదిక ఇవ్వాలని రాష్ట్ర సర్కార్‌కు ఆదేశం
- బోయినపల్లిలోని పంక్షన్ హాల్స్ శబ్ద కాలుష్యంపై కల్నల్ సతీష్ భరద్వాజ్ హైకోర్టుకు లేఖ

2లో.



# స్కిల్ కేంద్రాల ఏర్పాటుకు టాటా టెక్నాలజీస్‌తో ఒప్పందం

- 65 ఐటీఐలలో అధునాతన సాంకేతిక నైపుణ్య శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు ఒప్పందం
- 9 లాంగ్ టర్మ్, 23 షార్ట్ టర్మ్ కోర్సులను నిర్వహించనున్న టాటా టెక్నాలజీస్
- నైపుణ్యాలు పెంచేలా బ్రిడ్జి కోర్సుల నిర్వహణ ఎంవోయూపై సంతకాలు చేసిన ప్రతినిధులు

2లో.



# అభ్యర్థుల ఎంపికపై చర్చ...

## కిషన్ రెడ్డికి అధిష్ఠానం నుంచి పిలుపు

ఇప్పటికే తెలంగాణ నుంచి 9 మంది అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ
మిగతా 8 స్థానాల్లో ఎంపికపై కిషన్ రెడ్డితో చర్చించే అవకాశం
రేపు బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశంలో అభ్యర్థుల ఖరారు



**మార్చి9(జర్నలిస్ట్ వార్త):** కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డికి అధిష్ఠానం నుంచి పిలుపు వచ్చింది. లోక్ సభ ఎన్నికలకు షెడ్యూల్ కొన్ని రోజుల్లో రానుంది. ఈ క్రమంలో అన్ని పార్టీలు అభ్యర్థులపై కసరత్తు చేస్తున్నాయి. బీజేపీ ఇప్పటికే 195 లోక్ సభ అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేసింది. ఇందులో తెలంగాణ నుంచి 9 మంది అభ్యర్థులను ప్రకటించింది. 17 లోక్ సభ స్థానాలకు గాను మరో ఎనిమిది చోట్ల అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో అభ్యర్థుల ఎంపికపై చర్చించేందుకు అధిష్ఠానం కిషన్ రెడ్డిని ఢిల్లీకి రావాలని పిలిచింది. దీంతో ఈ రోజు ఆయన ఢిల్లీకి బయలుదేరనున్నారు. ఇదే సమయంలో పార్టీలో చేరికలపై కూడా చర్చించనున్నారు. రేపు బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం కానుంది. మిగతా అభ్యర్థులను ఖరారు చేసే అవకాశముంది.

# కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ పదవికి అరుణ్ గోయల్ రాజీనామా

- రాజీనామాను ఆమోదించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- మరో మూడేళ్ల పదవీకాలం ఉండగానే...
- సార్వత్రిక ఎన్నికలకు ముందు రాజీనామా
- గోయల్ 1985 బ్యాచ్ ఐఏఎస్ అధికారి



**మార్చి9(జర్నలిస్ట్ వార్త):** కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ పదవికి అరుణ్ గోయల్ శనివారం రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. ఆయన పదవీ కాలం మరో మూడేళ్లు ఉండగానే... అదీ సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ వెలువడడానికి కొన్నిరోజుల ముందు రాజీనామా చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

తాజా రాజీనామా అనంతరం, ఇప్పటికే ఓ వెకెన్సీ ఉన్న కేంద్ర ఎన్నికల సంఘంలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ మాత్రమే మిగిలారు. లోక్ సభ ఎన్నికల తేదీలను వచ్చే వారం ప్రకటించే అవకాశముంది. గోయల్ 1985 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. 2022 నవంబర్ 18న ఆయన వీఆర్ఎస్ తీసుకున్నారు. ఆ తర్వాత ఎన్నికల కమిషనర్‌గా నియమితులయ్యారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ వచ్చే ఏడాది పదవీ విరమణ చేయనుండగా, ఆయన స్థానంలో అరుణ్ గోయల్ నియమితులయ్యే అవకాశం ఉన్నప్పటికీ, అకస్మాత్తుగా రాజీనామా చేయడం ఆశ్చర్యం కలిగిస్తోంది.

# స్కిల్ కేంద్రాల ఏర్పాటుకు టాటా టెక్నాలజీస్‌తో ఒప్పందం

**మార్చి9(జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణలో స్కిల్ కేంద్రాల ఏర్పాటుపై టాటా టెక్నాలజీస్‌తో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఇందుకు సంబంధించి ఎంవోయూపై టాటా ప్రతినిధులు, ప్రభుత్వ ప్రతినిధులు సంతకాలు చేశారు. సచివాలయంలో శనివారం టాటా టెక్నాలజీస్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, తదితరులు పాల్గొన్నారు.
రాష్ట్రంలోని 65 ఐటీఐలలో అధునాతన సాంకేతిక నైపుణ్య శిక్షణ కేంద్రాల (స్కిల్లింగ్ సెంటర్లు) ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో టాటా టెక్నాలజీస్ ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేయనుంది. ప్రభుత్వ భాగస్వామ్యంతో ఈ కొత్త ప్రాజెక్టును చేపడుతోంది. 9 లాంగ్ టర్మ్, 23 షార్ట్ టర్మ్ కోర్సులను నిర్వహించనుంది. అలాగే నైపుణ్యాలు పెంచేలా బ్రిడ్జి కోర్సులు నిర్వహించనుంది. 2024-25 విద్యా సంవత్సరం నుంచి ఈ ప్రాజెక్టు అమలు కానుంది.

# శబ్ద పరిమితులపై వివరాలివ్వండి

**మార్చి9(జర్నలిస్ట్ వార్త):**
హైదరాబాద్ నగరంలో శబ్ద పరిమితులపై జారీ చేసిన సర్క్యులర్, దాని అమలు తీరుపై వివరాలు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు కోరింది. నగరంలోని పంక్షన్ హాల్స్‌లో పెట్టే సౌండ్ పరిమితులకు లోబడి ఉండాలని ఈ సందర్భంగా న్యాయస్థానం తెలిపింది. తాడ్‌బండ్ బోయినపల్లిలోని బాంటియా గార్డెన్స్, ఇంపీరియల్ గార్డెన్స్ పంక్షన్ హాల్స్ నుంచి భారీ శబ్ద కాలుష్యం వెలువడుతోందని పేర్కొంటూ మిలిటరీ అదనపు చీఫ్ ఇంజినీరు కల్నల్ సతీష్ భరద్వాజ్ రాసిన లేఖను హైకోర్టు పిల్‌గా స్వీకరించింది. ఈ పిల్‌ను చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్ కుమార్‌లతో కూడిన డివిజన్ బెంచ్ విచారించింది. ఇక ప్రభుత్వం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్ వాదించారు. శబ్ద కాలుష్యం అంశంపై ఇప్పటికే ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని న్యాయస్థానానికి తెలిపారు. దీని ప్రకారం రాత్రి 10 గంటల తర్వాత డీజే సౌండ్స్ ఉండకూడదని వెల్లడించారు. పిటిషనర్ చెబుతున్న రెండు పంక్షన్ హాల్స్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహించేలా పోలీసులకు ఆదేశాలు ఇస్తామని తెలిపారు.దీనిపై రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం స్పందిస్తూ.. బోయినపల్లిలో శబ్ద కాలుష్యం వెలువడే ఫంక్షన్ హాల్స్‌పై చర్యలు తీసుకునే అధికారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డుకు ఉందని గుర్తు చేసింది. వెంటనే చర్యలు తీసుకోవాలని బోర్డును ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 14వ తేదీకి వాయిదా వేస్తూ.. శబ్ద కాలష్య నిబంధనలపై జారీ చేసిన ఉత్తర్వుల గురించి నివేదిక ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# కొమురవెల్లి దేవస్థానంలో భక్తులపై లాఠీఛార్జ్



**మార్చి9(జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణలోని కొమురవెల్లి దేవస్థానం వద్ద నిన్న భక్తులపై పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. మహాశివరాత్రి సందర్భంగా దేవదేవుడి దర్శనానికి వచ్చిన మహిళా భక్తులపై కూడా పోలీసులు లాఠీఛార్జ్ చేయడంపై నెట్టింట ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నిన్న దేశవ్యాప్తంగా శివాలయాలు భక్తులతో నిండిపోయాయి. సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మల్లన్న క్షేత్రానికి కూడా భక్తులు పోటెత్తారు. శివరాత్రి సందర్భంగా ఆలయంలో పెద్దపట్నం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.లింగోద్భవ కాలంలో ప్రారంభమైన పెద్దపట్నం... శనివారం వేకువజాము వరకు కొనసాగింది. ఉత్సవ విగ్రహాలకు పెద్దపట్నం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారు పట్నం దాటిన అనంతరం భక్తులు మల్లన్నను దర్శించుకున్నారు. పెద్దపట్నం అనంతరం పసుపు బండారీ తీసుకునేందుకు భక్తులు పోటెత్తారు. పట్నం చుట్టూ ఏర్పాటు చేసిన ఇనుప కంచెల పైనుంచి దూకారు. ఈ సమయంలో భక్తులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది.

# ఖమ్మం జిల్లాలో రోడ్డు ప్రమాదం.. 15 మందికి గాయాలు

## కూసుమంచిలో ప్రైవేట్ ట్రావెల్ బస్సు బోల్తా



**మార్చి9(జర్నలిస్ట్ వార్త):**
ఖమ్మం జిల్లా కూసుమంచిలో శనివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కూసుమంచి సమీపంలో ప్రైవేట్ ట్రావెల్ బస్సు బోల్తాపడింది. సూర్యాపేట-ఖమ్మం జాతీయ రహదారిపై లోక్యాతండా బ్రిడ్జి వద్ద ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. బస్సు హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరం వైపు వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 15 మంది ప్రయాణికులు గాయపడ్డారు. గాయపడిన వారిని వెంటనే 108 వాహనంలో చికిత్స కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుల వివరాలు తెలియాల్సి ఉంది. కాగా, డ్రైవర్ నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్లే ప్రమాదం చోటు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఎల్బీ నగర్ వస్తే నా గుండె వేగం పెరుగుతుంది

## : బైరామల్‌గూడ ఫ్లైఓవర్ ప్రారంభం సందర్భంగా రేవంత్ రెడ్డి

**తన స్నేహితులు, బంధువులు, జిల్లా ప్రజలు ఎక్కువగా ఎల్బీ నగర్ ప్రాంతంలోనే ఉన్నారన్న ముఖ్యమంత్రి**

**నగర ప్రజల అవసరాలు తీర్చేలా మెట్రో రైలును కూడా విస్తరిస్తామని హామీ**

**శంషాబాద్ విమానాశ్రయం వరకు మెట్రో సేవలు అందిస్తామన్న రేవంత్ రెడ్డి**





**మార్చి9(జర్నలిస్ట్ వార్త):**
కర్మన్ ఘాట్, : హైదరాబాద్ నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం బైరామల్ గూడలో 194 కోట్లతో నిర్మించిన రెండవ లెవెల్ ఫ్లై ఓవర్ ను (శనివారం) సాయంత్రం రేవంత్ రెడ్డి.. మంత్రులు దూదిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి ముందు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేద పండితులు ఆశీర్వాదం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మల్కాజిగిరి నియోజకవర్గం పార్లమెంటు ఎన్నికల్లో తనను ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రజలు ఆదరించి 30 వేల పైచిలుకు ఎల్బీనగర్ నియోజకవర్గంలో మెజార్టీతో గెలిపించినందుకు పార్లమెంటులో ప్రశ్నించేందుకు అవకాశం కలిగిందని అన్నారు. దాన్ని స్ఫూర్తిగా తీసుకొని పిసిసి అధ్యక్షుడిగా ఎంపికయ్యానని తెలంగాణ నలుమూలల ప్రజలు ఆదరించి ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ అందించి ముఖ్యమంత్రి కావటానికి అవకాశం కల్పించారని పేర్కొన్నారు.నియోజకవర్గంలో తనకు చుట్టాలు సంబంధీకులు స్నేహితులు అత్యధికులు ఉన్నారని నియోజకవర్గానికి వస్తే తనకు శరీరంలో అంత వేడి పెరిగిపోతుందని తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించింది కాంగ్రెస్ పార్టీ అని, ట్రిబుల్ ఆర్ రింగ్ రోడ్డును నిర్మించనున్నట్లు తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపట ఉన్న అన్నిటిని ఒకే గొడుగు కిందకు తెచ్చి అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని అర్బన్, సబర్బన్, రూరల్ గా క్లస్టర్ గా ఏర్పాటుచేసి అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. 2024 ,2050 వరకు ప్రణాళిక బద్ధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఓల్డ్ సిటీలో మెట్రో నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కొద్దిసేపట్లోనే కేంద్ర ప్రభుత్వానికి ఎవరో ఫిర్యాదు చేసి అడ్డుకోవాలని చూస్తున్నారని ఎట్టి పరిస్థితుల్లో మెట్రో నిర్మాణం చేపడతామని తెలిపారు. అభివృద్ధికి సహకరించాలి తప్ప కాళ్లలో కట్టెలు వేయొద్దని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చామని అందులో భాగంగా ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల రూపాయల వరకు అందిస్తున్నట్లు తెలిపారు.
ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా పెళ్లెందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. గత మూడు మాసాలుగా మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నట్లు తెలిపారు. దాని ద్వారా నష్టాల్లో ఉన్న ఆర్టీసీ లాభాల్లోకి వచ్చిందని తెలిపారు. గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉన్న వారికి ఉచితంగా విద్యుత్తును అందజేస్తున్నట్లు తెలిపారు. మహిళలకు 500 రూపాయలకు సిలిండర్లు అందిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 11న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని భద్రాచలంలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నట్లు తెలిపారు.
నాగోల్ నుండి ఎల్బీనగర్ వరకు మెట్రో రైల్ పొడిగించడంతోపాటు, ఎల్బీనగర్ నుండి ఓవైసీ ఆసుపత్రి చంద్రాయన్ గుట్ట మీదుగా శంషాబాద్ ఎయిర్పోర్ట్ వరకు మెట్రోను పొడిగిస్తున్నట్లు తెలిపారు. ఎల్బీనగర్ నుండి హయత్ నగర్ వరకు, మియాపూర్ నుంచి బిహెచ్ఇఎల్ వరకు మెట్రోను పొడగించనున్నట్లు తెలిపారు. హైదరాబాదులో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా రోడ్ల వెడల్పుతో పాటు మెట్రో రైలు ఫ్లై ఓవర్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు . చంపపేట్ డివిజన్లో ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవానికి వచ్చిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని స్థానిక కార్పొరేటర్ వంగ మస్తుదన్ రెడ్డి శాలువాతో సన్మానించారు.

# పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేస్తా..

## సెలా టన్నెల్ ను జాతికి అంకితమిచ్చిన ప్రధాని

**మార్చి9(జర్నలిస్ట్ వార్త):**
ఈటానగర్: ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన ప్రదేశంలో నిర్మించిన డబుల్ లేన్ ఆల్ వెదర్ సెలా టన్నెల్‌ను ప్రధాని నరేంద్ర మోదీ అరుణాచల్‌ప్రదేశ్‌లోని ఈటానగర్ నుంచి వర్చువల్‌గా నేడు ప్రారంభించి జాతికి అంకితమిచ్చారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ%గా% ఈశాన్య రాష్ట్రాల్లో మోదీ గ్యారంటీ ఫలితాలు కనిపిస్తున్నాయన్నారు. బీజేపీ ఘన విజయం సాధించనుందని దీంతో అర్థం అవుతోందని చెప్పారు.. తాను ఎన్నికల్లో విజయం కోసం పనిచేయనని, ప్రజల కోసమే పనిచేస్తానని అన్నారు.. యూపీఏ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి కుంటుపడిందని ధ్వజమెత్తారు.. నార్త్ ఈస్ట్ రాష్ట్రాల్లో రూ.55వేల కోట్ల పనులు ప్రారంభించడం ఆనందంగా ఉందని చెప్పారు.. 70ఏళ్ల యూపీఏ పాలనలో చేయని అభివృద్ధిని తాను పదేళ్లలోనే చేసి చూపించానని ప్రధాని అన్నారు అష్ట లక్ష్మీ పథకం ద్వారా ఈశాన్య రాష్ట్రాలను అభివృద్ధి చేయడమే తన లక్ష్యం అని స్పష్టం చేశారు..
పర్యాటక రంగం విషయంలో దక్షిణాసియా, తూర్పు ఆసియా దేశాలతో ఈశాన్య రాష్ట్రాలకు ఎంతో దృఢమైన సంబంధాలున్నాయని అంటూ పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఇదే సమయంలో లోక్‌సభ ఎన్నికల్లో 400 స్థానాల్లో గెలుపు అనే అంశాన్ని కూడా మోదీ ఇక్కడ






గుర్తుచేశారు. అంతకుముందు ప్రధాని మోదీ.. అసోంలోని కజిరంగా నేషనల్ పార్క్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఏనుగుపై సఫారీ చేశారు. నేషనల్ పార్క్‌లో తిరుగుతూ కాసేపు అక్కడే సమయం గడిపారు.

### సెలా టన్నెల్ చరిత్ర

%ఇది 13వేల అడుగుల ఎత్తులో నిర్మించిన ప్రపంచంలోనే అతి పొడవైన రెండు లేన్ల సొరంగం.. దీని తయారీలో అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించారు. ఈ సొరంగం హిమపాతం వల్ల ప్రభావితం కాదు. ఈ ప్రాజెక్ట్ ఈ ప్రాంతంలో వేగవంతమైన, మరింత సమర్థవంతమైన రవాణా మార్గాలను అందించడమే కాకుండా దేశానికి వ్యూహాత్మక ప్రాముఖ్యతను కలిగి ఉన్న మార్గం ఇది చైనాకు ఆనుకుని ఉన్న అరుణాచల్ ప్రదేశ్‌లోని ఈ సొరంగం సైనికులు తవాంగ్ సెక్టార్‌లోని ఫార్వర్డ్ ప్రాంతాలకు త్వరగా చేరుకోవడంలో గేమ్ ఛేంజర్‌గా



మారనుంది. ఈ సొరంగం పై భారత సైన్యం సామర్థ్యాలను పెంచుతుంది. ఇది భారత సైన్యం, ఆయుధాల కదలికను సులభతరం చేస్తుంది. అంతే కాకుండా భద్రతతో పాటు ఈ ప్రాంతం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుంది. దాదాపు రూ.825 కోట్లతో దీన్ని నిర్మించారు.
సెలా టన్నెల్ ప్రాజెక్ట్ రెండు సొరంగాలను కలిగి ఉంటుంది. మొదటి 980 మీటర్ల పొడవైన సొరంగం ఇది ఒకే ట్యూబ్ సొరంగం. రెండవ 1555 మీటర్ల పొడవైన సొరంగం ఇది ట్విన్ ట్యూబ్ టన్నెల్. ఇది 13000 అడుగుల కంటే ఎక్కువ ఎత్తులో నిర్మించిన ప్రపంచంలోనే అతి పొడవైన సొరంగాలలో ఒకటి. ఇది కొత్త ఆస్ట్రియన్ టన్నెలింగ్ పద్ధతిని ఉపయోగించి నిర్మించారు. ఈ టన్నెల్ చైనా సరిహద్దుకు కేవలం 10 కిలో మీటర్లు దూరంలో ఉండటమే విశేషం. ఈ టన్నెల్ అరుణాచల్ ప్రదేశ్‌లోని వెస్ట్ కమింగ్-తవాంగ్ జిల్లాలను కలుపుతుంది. భారత్‌ను చైనా భూభాగంతో విభజించే వాస్తవాధీన రేఖ(ఎల్‌ఏసీ)కి చేరుకోవడానికి ఈ సొరంగమే ఏకైక మార్గం.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన

## మార్నేని రవీందర్ రావు దంపతులు



వర్ధన్నపేట, మార్చి9(జర్నలిస్ట్ వార్త): వరంగల్ ఉమ్మడి జిల్లా డిసిసిబి చైర్మన్ బాధ్యతలు నిర్వర్తిస్తున్న మార్నేని రవీందర్ రావు దంపతులు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో ఆయన డిసిసిబి చైర్మన్, ఆయన సతీమణి మార్నేని మధుమతి ఎంపీపీగా బాధ్యతలు చేపట్టారు. అలాంటి వారు కాంగ్రెస్ పార్టీలో చేరికోవడానికి అనేక కారణాలున్నాయని తెలుస్తోంది. ఆయన రాజకీయ భవిష్యత్తులో ఎలాంటి సొంత ప్రయోజనాలకు పాల్పడకుండా, అవినీతి వ్యవహారాలకు తావివ్వకుండా నాయకత్వం వహించిన గుర్తింపు వచ్చింది. ఒక్క మాటలో చెప్పాలంటే వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో చాలామంది ఆయన మాటకు కట్టుబడి పనిచేస్తారని వాదన వినిపిస్తోంది. అలాంటి నాయకులు పార్టీ మారడంతో బీఆర్ఎస్ కి ఊహించని రీతిలో ఎదురుదెబ్బ తగిలిందని చెప్పవచ్చు. ఇట్టి విషయమై హుటాహుటిన ఐనవోలు మండల స్థాయి బీఆర్ఎస్ నాయకులు సమావేశమైనారు. బీఆర్ఎస్ పార్టీలో పదవులు అనుభవిస్తూ ఎలాంటి సమాచారం లేకుండా పార్టీ మారిన మార్నేని దంపతులు వారి పదవులకు రాజీనామా చేసి ఆ తర్వాత పార్టీలో చేరాల్సిందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ పుణ్యమాని ఆ దంపతులు ఇద్దరూ పదవులు దక్కించుకుని వెళ్ళడం సరి కాదన్నారు. ఎన్ని పరిణామాలు చోటు చేసుకున్నా, ఎంత మంది పార్టీ మారినా ప్రజల గుండెల్లో మాజీ ఎమ్మెల్యే అరూరి ప్రజల్లో వేసుకున్న ముద్ర చెరపలేరు అన్నారు. ఎన్ని రోజులున్నా పార్టీమారే వారు త్వరగా వెళ్లిన సందర్భంగా స్వీట్లు పంచిపెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐనవోలు బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలకు కాంగ్రెస్ తూట్లు

## ప్రజాహిత యాత్రలో బండి సంజయ్



**మార్చి9(జర్నలిస్ట్ వార్త):** రామడుగు/గంగాధర: గత ఎన్నికల్లో అర్హులందరికీ ఆరు గ్యారంటీ పథకాలు వర్తింపజేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రె స్.. అధికారంలోకి వచ్చాక ఆ పథకాలకు తూట్లు పొడుస్తోందని కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, బీజేపీ జాతీయ ప్రధా న కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ విమర్శించారు.కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాల్‌రావుపేట, రామ డుగు, శ్రీరాములపల్లి, తిర్మలాపూర్, షానగర్‌లో బండి సంజయ్‌కుమార్ శనివారం పర్యటించి, వివిధ అభివృద్ధి పను లకు శంకుస్థాపన చేశారు. ప్రజాహిత యాత్రలో భాగంగా ప్రజలతో మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ.106.04 కోట్లు వెచ్చించి రామగుండంలో పలు అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. కాంగ్రెస్ గెలిస్తే బంగ్లాదేశ్, పాకి స్తాన్ నుంచి నిధులు తీసుకొస్తుందని ఎద్దేవా చేశారు. తెలంగాణలో బీజేపీ అభ్యర్థులను ఎంపీలుగా గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి నిధులు విడుదల చేయిస్తామని అన్నా రు. మాజీ ఎమ్మెల్యే బోడిగె శోభ, బీజేపీ రామడుగు మండల అధ్యక్షుడు ఒంటెల కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా, అనారోగ్యంతో బాధపడుతు న్న బీజేపీ నాయకుడు డబుల్‌కార్ రాజును బండి సంజయ్ పరామర్శించారు.ఉద్యోగులకు వేతనాలు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని బండి సంజయ్ దుయ్యబట్టారు. గంగాధరలో చేపట్టిన ప్రజాహితయాత్రలో ఆయన మాట్లాడారు. అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అంది స్తామని గతంలో మాజీ సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని, పైసా ఇవ్వకుండా వారిని మోసం చేశారని ధ్వజమెత్తారు. సాగునీరు విడుదల చేయకపోవడంతో గంగాధర మండలంలో పంటలు ఎండిపోతున్నాయని, తక్షణం నీటిని విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పాలకుర్తి సోమనాథుడికి పట్టు వస్త్రాలు సమర్పించిన పాలకుర్తి ఎమ్మెల్యే



పాలకుర్తి, మార్చి9(జర్నలిస్ట్ వార్త): పాలకుర్తి మండల కేంద్రంలోని సోమనాథుడి కళ్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం ఈ వేడుకల్లో భాగంగా సోమనాథుని ఆలయానికి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, రాజరామ్మోహన్ దంపతులు, నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో స్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నూతన ఆలయ చైర్మన్, వైస్ చైర్మన్, ధర్మకర్తలు, అధికారులు, పార్టీ ముఖ్యనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ మాడవీధులలో స్వామివారి ఊరేగింపు



ఐనవోలు, **మార్చి9(జర్నలిస్ట్ వార్త):** ఐనవోలు మండలంలోని మల్లికార్జున స్వామి దేవాలయంలో శనివారం మహాశివరాత్రి 4వ, రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం స్వామి వారిని రావణ వాహనంపై (రావణ వాహనసేవ) దేవాలయ మాడవీధులలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈఓ అద్దంకి నాగేశ్వర్ రావు, దేవాలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించాలి

## - వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ జోనా



వర్ధన్నపేట, మార్చి9(జర్నలిస్ట్ వార్త): పన్నుల చెల్లింపులో ఈనెల చివరి తేదీ వరకు రాయితీ వర్తిస్తుందని శనివారం వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ ఇ. జోనా తెలిపారు. పట్టణ ప్రజలు చెల్లించాల్సిన ఇంటి, నల్లా పన్నులు సకాలంలో చెల్లించి, రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వారి వెంట కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సభను విజయవంతం చేయండి



చిట్యాల, మార్చి9(జర్నలిస్ట్ వార్త): చిట్యాల మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ముఖ్య కార్యకర్తలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడునూతల నిశిధర్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 12వ, తేదీన హైదరాబాదులో జరిగే అమిత్ షా బూత్ కమిటీ, ఆ పైస్థాయి వారితో జరిగే సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను గడప గడపకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త పైన ఉందన్నారు. ఈ రెండు నెలలు ప్రతి ఒక్కరు ఒక సైనికుల్లా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధాని ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన భాధ్యత ప్రతీ కార్యకర్తలపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు, మండల ఉపాధ్యక్షులు గజనాల రవీందర్, బీజేవైఎం మండల అధ్యక్షులు మైదం శ్రీకాంత్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు రాయిని శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఊహాగానాలు వద్దు..

## మాయవతి ట్వీట్‌పై ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ వివరణ



**,మార్చి9(జర్నలిస్ట్ వార్త):** హైదరాబాద్: బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయవతి చేసిన ట్వీట్‌ను అర్థం చేసుకోకుండా చాలామంది రకరకాల తప్పుడు ఊహాగానాలు చేస్తున్నారని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు.''గతంలో మా పార్టీ అధ్యక్షురాలు మాయావతి ఏ జాతీయ పార్టీలతో గానీ, ఎన్డీయే, ఇండియా కూటములతో గానీ పొత్తు పెట్టుకోబోమని చాలా స్పష్టంగా చెప్పారు. శనివారం కూడా 'తృతీయ ఫ్రంట్' అని మీడియాలో వస్తున్న అసత్య కథనాల మీద అలాంటిదేం లేదని వివరణ ఇచ్చారు. యూపీలో ఒంటరిగా పోటీ చేస్తామని చెప్పారు.అంతే తప్ప ఏ కూటమిలో లేని పార్టీలతో కలిసి పనిచేయడం గురించి ప్రస్తావించలేదు. గతంలో మధ్యప్రదేశ్, పంజాబ్‌లో ఏ జాతీయ కూటమిలో లేని ప్రాంతీయ పార్టీలతో జరిగినట్లుగానే.. తెలంగాణలో కూడా రాబోయే పార్లమెంటు ఎన్నికల సంబంధించి ఇటీవల బీఎస్పీ, భారాసతో పొత్తు కోసం జరిగిన చర్చలకు అధిష్ఠానం అనుమతి ఉంది. సీట్ల పంపకంపై స్పష్టత వచ్చే దాకా చర్చలు కొనసాగుతూనే ఉంటాయి. మరిన్ని వివరాలను త్వరలోనే వెల్లడిస్తాం'' అని ఆయన తెలిపారు.

# చంచల్‌గూడ జైలును తరలిస్తాం

## : రేవంత్ రెడ్డి ప్రకటన

**మార్చి9(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. చంచల్ గూడ జైలును వేరే చోటుకు తరలిస్తామని చెప్పారు. చంచల్ గూడ జైలును విద్యా సంస్థగా మారుస్తామని, అక్కడ కాలేజీ, స్కూలును నిర్మిస్తామని తెలిపారు. రాజకీయాలు, అభివృద్ధి వేర్వేరని... రెండింటినీ వేరుగా చూడాలని చెప్పారు. అభివృద్ధి కోసమే మున్సిపల్ శాఖను తన వద్ద ఉంచుకున్నానని తెలిపారు. తమ ప్రభుత్వం అభివృద్ధి పైనే పూర్తి దృష్టి పెడుతుందని చెప్పారు. హైదరాబాద్ లో ప్రతి గల్లీని అభివృద్ధి చేస్తామని అన్నారు. 2028 నాటికి పాతబస్తీ మెట్రో రైల్ ప్రాజెక్టును పూర్తి చేస్తామని సీఎం తెలిపారు. హైదరాబాద్ లో 55 కిలోమీటర్ల మేర ప్రవహిస్తున్న మూసీ పరీవాహక ప్రాంతాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. తమకు ఎవరిపైనా వ్యక్తిగత కక్షలు లేవని అన్నారు. అసెంబ్లీలో కేవలం ప్రజా సమస్యలపైనే పోరాడుతామని చెప్పారు. పాతబస్తీలో మెట్రో రైల్ శంకుస్థాపన కార్యక్రమంలో రేవంత్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. మరోవైపు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ రేవంత్ పై ప్రశంసలు కురిపించారు. ఎంతో కష్టపడి రేవంత్ సీఎం స్థానానికి ఎదిగారని చెప్పారు. రేవంత్ ప్రభుత్వం ఐదేళ్లు నిలబడుతుందని... అవసరమైతే తాము అండగా నిలబడతామని అన్నారు.

# కాళేశ్వరాన్ని నిర్లక్ష్యం చేయడంతోనే పొలాలు ఎండుతున్నాయి

## రాజన్నసిరిసిల్లలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు

**మార్చి9(జర్నలిస్ట్ వార్త):** సిరిసిల్ల: తెలంగాణలో పొలాలు ఎండుతున్నాయి.. మోటార్లు కాలుతున్నాయి.. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కె.తారక రామారావు విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టును నిర్లక్ష్యం చేయడంతోనే కరువు వచ్చిందని ఆరోపించారు. రాజన్నసిరిసిల్ల జిల్లా వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రాల్లో శనివారం నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. లంకెబిందెలు ఉన్నాయని వస్తే ఉత్త మట్టికుండలే ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అంటున్నారని, లంకెబిందెల కోసం రాత్రిపూట గడ్డపార, తట్టలతో వెతికేవాళ్లను ఏం అంటారని కేటీఆర్ ప్రశ్నించారు.రాష్ట్రాన్ని దొంగచేతిలో పెట్టారని ధ్వజమెత్తారు. ఈ ఏడాది కాలం లేక కరువు



వచ్చిందంటున్నారని, కానీ గతేడాది 14 శాతం అధికంగా వర్షాలు పడ్డాయని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టును రిపేరు చేసి నీళ్లను ఎత్తిపోస్తే.. ఒక్క ఎకరం కూడా ఎండిపోయేది కాదన్నారు. అదే కేసీఆర్ ముఖ్య మంత్రి అయి ఉంటే.. మేడిగడ్డ వద్ద కుంగిపోయిన రెండు పిల్లర్లకు రిపేరు చేయించేవారన్నారు. దేశంలోని 5వేల టిప్పర్లను, 4వేల ప్రొక్లెయిన్‌లను తెప్పించి, కాంట్రాక్టర్‌తో మాట్లాడి రెండు నెలల్లో రిపేరు చేయించి నీళ్లు ఎత్తిపోసేవాడని కేటీఆర్ చెప్పుకొచ్చారు.డిసెంబర్ 9వ తేదీన ప్రమాణ స్వీకారం చేయగానే రైతుల రూ.2లక్షల రుణాలను మాఫీ చేస్తానని చెప్పిన రేవంత్‌రెడ్డి ఇప్పటి వరకు ఎందుకు రుణమాఫీ చేయలేదని కేటీఆర్ ప్రశ్నించారు. రైతుబంధు ఎందుకు వేయలేదని నిలదీశారు. పంటకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తానని చెప్పిన రేవంత్‌రెడ్డి ఎందుకు ఇవ్వలేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే రైతులకు బోనస్ ఇచ్చే జీవోను తేవాలని డిమాండ్ చేశారు.
కేసీఆర్‌ను నోటికి ఎంతొస్తే అంత మాట్లాడుతున్నారు ఉద్యమ నాయకుడిని, తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌ను పట్టుకుని నోటికి ఎంత వస్తే అంత మాట్లా డుతున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పేగులు మెడలో వేసుకుంటా.. గొంతు కోస్తా.. లాగులో తొండలు వదులుతా అంటూ.. సీఎం రేవంత్‌రెడ్డి దారుణంగా మాట్లాడుతు న్నారని ఆరోపించారు. రాజకీయాలు ఎన్నికల్లో చూసుకుందాం.. రైతులు చావకముందే కాళేశ్వరం ప్రాజెక్టును రిపేరు చేసి ఎండిపోతున్న పొలాలకు నీళ్లు ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# మిస్ వరల్డ్-2024 గా చెక్ రిపబ్లిక్ సుందరి క్రిస్టినా పిస్కోవా




సినీశెట్టి (టాప్-8)



**మార్చి9(జర్నలిస్ట్ వార్త):** మిస్ వరల్డ్-2024 కిరీటం చెక్ రిపబ్లిక్‌కు దక్కింది. ఆ దేశం నుంచి ప్రాతినిధ్యం వహించిన క్రిస్టినా పిస్కోవా మిస్ వరల్డ్ కిరీటాన్ని అందుకున్నారు.ముంబయి వేదికగా అట్టహాసంగా జరిగిన ఈ వేడుకలో 112 దేశాలకు చెందిన అందాల భామలు పోటీ పడ్డారు. టాప్-4లో క్రిస్టినా పిస్కోవా (చెక్ రిపబ్లిక్), యాస్మిన్ అజైటౌన్ (లెబనాన్), అచే అబ్రహాంస్ (ట్రినిడాడ్ అండ్ టుబాగో), లీసాగో చోంబో (బోట్స్వానా)లు నిలిచారు. చివరి వరకూ ఉత్కంఠగా సాగిన పోటీలో మిస్ వరల్డ్ కిరీటం క్రిస్టినాకు దక్కింది. రన్నరప్‌గా లెబనాన్‌కు చెందిన అజైటౌన్ నిలిచారు.ఎన్నో అంచనాల మధ్య పోటీలో నిలిచిన భారత్‌కు ఈసారి నిరాశే ఎదురైంది. దేశం నుంచి ప్రాతినిధ్యం వహించిన కన్నడ భామ సినీశెట్టి టాప్-8కు పరిమితమయ్యారు. ఇతర దేశాల అందాల భామలకు గట్టి పోటీ ఇచ్చినా, అజైటౌన్ (లెబనాన్) టాప్-4కు ఎంపిక కావడంతో సినీ శెట్టి అక్కడి నుంచి వెనుదిరిగాల్సి వచ్చింది.ఇక ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన నీతా అంబానీ.. మిస్ వరల్డ్ హ్యూమానిటేరియన్ అవార్డును అందుకున్నారు. మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ ఛైర్ ఉమెన్ జూలియా మోర్లీ ఈ అవార్డును ప్రదానం చేశారు

# కూటమితో కమలం కలిసింది

**ఉమ్మడి ప్రకటన విడుదల చేసిన నడ్డా, చంద్రబాబు, పవన్ కల్యాణ్**
**ఏపీలో మరి కొన్ని రోజుల్లో ఎన్నికలు**
**బీజేపీతో పొత్తు కుదుర్చుకున్న టీడీపీ, జనసేన**
**బీజేపీ కేంద్ర కార్యాలయం నుంచి ఉమ్మడి ప్రకటన**





**మార్చి9(జర్నలిస్ట్ వార్త):** త్వరలో జరగబోయే ఏపీ అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు కలిసి పోటీ చేయబోతున్నాయి. ఢిల్లీలో బీజేపీ అగ్రనాయకులు అమిత్ షా, జేపీ నడ్డాలతో చంద్రబాబు, పవన్ కల్యాణ్ ల చర్చలు ముగిశాయి. ఏపీలో మూడు పార్టీల పొత్తు, ఎన్డీయేలోకి టీడీపీ, జనసేన చేరికపై జేపీ నడ్డా, చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఎన్నికలకు వెళ్లేందుకు బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలు చేయి కలిపాయని ఆ ప్రకటనలో వెల్లడించారు. దేశ సౌభాగ్యం, ఏపీ ప్రజల అభ్యున్నతే ఈ మూడు పార్టీల లక్ష్యం అని వివరించారు.

"బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలు ఈసారి అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తున్నాయి. గత పదేళ్లుగా భారతదేశ పురోభివృద్ధి కోసం ప్రధాని నరేంద్ర మోదీ అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు. ఇప్పుడు టీడీపీ, జనసేన పార్టీలతో భాగస్వామ్యం ఏపీ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో దోహదపడుతుంది. బీజేపీ, టీడీపీ మధ్య చాలా పాత స్నేహం ఉంది. టీడీపీ 1996లో ఎన్డీయేలో చేరింది. అటల్ బిహారీ వాజ్ పేయి ప్రభుత్వంలోనూ, నరేంద్ర మోదీ ప్రభుత్వంలోనూ విజయవంతంగా కలిసి పనిచేసింది. 2014 ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ కలిసి పోటీ చేశాయి. 2014 సాధారణ ఎన్నికల సమయంలో జనసేన పార్టీ మద్దతు పలికింది. ఇక, మూడు పార్టీల మధ్య సీట్ల పంపకం మార్గదర్శకాలు, ఇతర వివరాలపై ఒకట్రెండు రోజుల్లో ప్రకటన వెలువడుతుంది. మా కూటమి ఏపీ ప్రజల అంచనాలను అందుకుంటుందని ఆశిస్తున్నాం. ప్రజలు మనస్ఫూర్తిగా మమ్మల్ని ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నాం" అని ఆ ఉమ్మడి ప్రకటనలో పేర్కొన్నారు. జేపీ నడ్డా, చంద్రబాబు, పవన్ కల్యాణ్ ల తరఫున బీజేపీ కేంద్ర కార్యాలయం ఈ ప్రకటన విడుదల చేసింది.

# ఎన్నికల ప్రచారానికి సిద్ధమైన సీఎం జగన్



**మార్చి9(జర్నలిస్ట్ వార్త):** తాడేపల్లి: ఎన్నికల ప్రచారానికి వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధమవుతున్నారు. ప్రచార సన్నద్ధతపై పార్టీ ఎమ్మెల్యేలతో చర్చించారు. ఉత్తరాంధ్ర ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించారు. రానున్న 20 రోజుల్లో రాష్ట్రంలో విస్తృత ప్రచారానికి సిద్ధం చేశారు. రోజుకు 2 లేదా 3 సభలు, రోడ్‌షోలు నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నారు. ఒకే ప్రాంతంలో కాకుండా వేర్వేరు ప్రాంతాల్లో సభలు ఉండేలా ప్రణాళిక సిద్ధం చేశారు. సభలు, రోడ్ షోలపై ఎమ్మెల్యేలతో విస్తృతంగా చర్చించారు. కీలక నియోజకవర్గాలను టచ్ చేస్తూ సీఎం జగన్ ప్రచారం చేయనున్నారు. మరోవైపు మేనిఫెస్టో తుది దశకు చేరుకుంది. తన ప్రచారంలో మేనిఫెస్టో గురించి విస్తృతంగా చెప్పనున్నారు. మరోవైపు "స్టార్ క్యాంపెయినర్ల" సాక్షిగా రేపు(ఆదివారం) బాపట్ల జిల్లా మేదరమెట్ల సమీపంలో సిద్ధం సభ నిర్వహించనున్నారు. ప్రభుత్వ లబ్ధి పొందిన పేదలే వైఎస్సార్‌సీపీ స్టార్ క్యాంపెయినర్లు అంటూ గతంలోనే సీఎం జగన్ ప్రకటించారు. "నా కల.. పేరుతో ప్రచారాన్ని తేధికారికంగా పార్టీ అధినేత ప్రారంభించనున్నారు. 43 నియోజకవర్గాల నుండి కార్యకర్తలు హాజరుకానున్నారు. సభకు 15 లక్షల మంది హాజరవుతారని అంచనా

# వైయస్సార్ తనయుడుగా జగన్ అన్ ఫిట్

**- మోదీ కాళ్ళు మొక్కేందుకు సిద్ధమవుతున్న ఇరు పార్టీలు - రాష్ట్ర భవిష్యత్తును పక్కనపెట్టి సొంత లాభాల కోసం ప్రయత్నాలు**

**- దేశంలో కాంగ్రెస్ పార్టీ వస్తే ఏపీకి ప్రత్యేక హెూదా - విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్ రాజు**

**మార్చి9(జర్నలిస్ట్ వార్త):** దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆలోచనకు పూర్తిగా భిన్నంగా వ్యవహరిస్తూ పరిపాలన చేస్తూన్న సీఎం జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ తనయుడుగా అన్ఫిట్ అని ఎర్రగొండపాలెం మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలపర్తి డేవిడ్ రాజు అన్నారు. శనివారం ఎర్రగొండపాలెంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పూర్తి కాని పులసుబ్బయ్య ప్రాజెక్టును పూర్తి చేసినట్లు చూపించి ప్రారంభించడాన్ని చూస్తే వైఎస్సార్ తనయుడిగా సీఎం జగన్ అన్ పిట్ అని పాలపార్తి డేవిడ్ రాజు అన్నారు. వైఎస్సార్ ఆశయాలను జగన్ కాలరాస్తున్నాడని విమర్శించారు. ప్రాజెక్టును పూర్తి చేసేందుకు వైఎస్సార్ ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు.



వైయస్సార్ పేరు చెప్పుకొని అధికారం చేపట్టి ఆయన ఆశయాలను కాల రాస్తున్నారని, సొంత లాభం కోసం తప్ప రాష్ట్ర ప్రయోజనాల కోసం పాటుపడటం లేదని అన్నారు.

దేశ ప్రధాని మోదీ కాలు నొక్కేందుకు తెలుగుదేశం పార్టీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏపీకే ప్రత్యేక హెూదా ఇస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అలాగే రాష్ట్రంలో ఉద్యోగ అవకాశాలతో పాటు రాష్ట్ర అభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామని అన్నారు. రాష్ట్రంలో వైఎస్ షర్మిల వచ్చాక పార్టీ పుంజుకుంటుందని ఆమె అడుగుజాడల్లో నియోజకవర్గంలో కేడర్ ను పెంచుకొని పార్టీని గెలిపించేందుకు కృషి చేస్తామని తెలిపారు. త్వరలో నియోజకవర్గ కేంద్రంలో పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసి అన్ని గ్రామాలలో పర్యటిస్తామన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని వివరించారు. ఈ సమావేశంలో ఆయన తనయుడు రాజేష్, బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# ఓనమాలు మాత్రమే నేర్చుకుంటే ఇక తెలుగు అంతమే : వెంకయ్య నాయుడు



**మార్చి9(జర్నలిస్ట్ వార్త):** కాకినాడ :ఓనమాలు మాత్రమే నేర్చుకొంటే.. తెలుగు ఆనవాళ్లు ఉండవు అని హెచ్చరించారు భారత మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు.. వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా 30వ వార్షికో త్సవం సందర్భంగా.. తూర్పుగోదావరి జిల్లా రచయితల సంఘం సంయుక్తంగా కాకినాడలో ఈ రోజు, రేపు రెండు రోజులపాటు అఖిల భారత తెలుగు సాహితీ సదస్సు నిర్వహిస్తున్నారు.. కాకినాడ దంటు కళాక్షేత్రంలో జరుగుతోన్న ఈ సదస్సును నేడు ఆయన ప్రారంభించారు.. ఈ సందర్భంగా వెంకయ్య మాట్లాడుతూ, తెలుగు భాషలో వస్తున్న మార్పులపై ఆందోళన వ్యక్తం చేశారు.కొందరు భాష చాలా ఎబ్బెట్టుగా, వెటకారంగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. ప్రభుత్వాలు దురదృవశాత్తు సాహిత్యాన్ని ప్రోత్సహించడం లేదన్నారు.. ఓనమాలు మాత్రమే నేర్చుకొంటే.. తెలుగు భాష ఆనవాళ్లు కూడా ఉండవన్నారు. ఉప రాష్ట్రపతి అయిన తర్వాత రెస్ట్ తీసుకునే అవకాశం వచ్చిందన్నారు. ఇక, 45 ఏళ్లు విరామం లేకుండా రాజకీయాలు చేశాను అని గుర్తుచేసుకున్నారు.. మాతృ భాష తల్లి లాంటిది. తెలుగు శతకాలు అలవాటు చేస్తే పిల్లలు బాగుపడతారు అని సూచించారు.

# ఈ నెల 17 లేదా 18న టీడీపీ-జనసేన-బీజేపీ భారీ సభ.

**హాజరుకానున్న ప్రధాని మోదీ!**



**మార్చి9(జర్నలిస్ట్ వార్త):** ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య పొత్తు ఖరారైంది. సీట్ల పంపకం ఒక్కటే మిగిలుంది. దీనిపై టీడీపీ అధినేత చంద్రబాబు ఢిల్లీ నుంచి ఏపీ నేతలతో మాట్లాడారు. పొత్తు కుదిరిందని, సీట్ల సర్దుబాటుపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉందని వెల్లడించారు. జనసేన, బీజేపీలకు 30 అసెంబ్లీ స్థానాలు, 8 పార్లమెంటు స్థానాలు ఇస్తున్నామని సూచనప్రాయంగా తెలిపారు. పొత్తు కుదిరిన నేపథ్యంలో, ఈ నెల 17 లేదా 18న భారీ బహిరంగ సభ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని టీడీపీ నేతలకు చంద్రబాబు నిర్దేశించారు. మూడు పార్టీలు కలిసి నిర్వహించే ఈ సభకు ప్రధాని నరేంద్ర మోదీ కూడా వస్తారని వివరించారు. ప్రధాని మోదీ పాల్గొనే ఈ సభకు అనువైన ప్రదేశాన్ని ఎంపిక చేయాలని టీడీపీ నేతలకు సూచించారు.

# ఈసారి ఎన్నికలు క్యాస్ట్ వార్ కాదు... క్లాస్ వార్





**మార్చి9(జర్నలిస్ట్ వార్త):** ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఏపీ రాజకీయ నేతలు మాటలకు పదును పెడుతున్నారు. ఏపీలో ఈసారి జరగబోయే ఎన్నికలు కులాల మధ్య పోరు కాదని, వర్గాల మధ్య పోరు అని వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి అన్నారు.

రాష్ట్రంలో అధికారం అంతా ఒక్కచోటే కేంద్రీకృతమై ఉండాలని కోరుకుంటున్న సంపన్నులకు, అభివృద్ధి వికేంద్రీకరణ కోరుకుంటున్న సీఎం జగన్ వంటి వారికి మధ్య జరిగే యుద్ధం ఈ ఎన్నికలు అని అభివర్ణించారు. అధికారం కోసం అర్రులు చాస్తున్న పెత్తందార్లకు... రాష్ట్ర సమగ్రాభివృద్ధే లక్ష్యంగా, పేదలు వారి కలలను సాకారం చేసుకునేంతవరకు వారి చేయి విడువరాదని భావించే సీఎం జగన్ కు మధ్య జరుగుతున్న యుద్ధం అని విజయసాయిరెడ్డి వివరించారు.

# మిగిలింది ఆరు రోజులే..

## ఆధార్‌ను త్వరగా అప్‌డేట్ చేసుకోండి!

**ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు ఈ నెల 14 వరకు గడువు**




**మార్చి9(జర్నలిస్ట్ వార్త):** ఆధార్‌ను ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు కేంద్రం ఇచ్చిన గడువు మరో ఆరు రోజుల్లో అంటే ఈ నెల 14తో ముగియనుంది. ఇప్పటీకి తమ ఆధార్‌ను అప్‌డేట్ చేసుకోనివారు త్వరగా ఆ పనేదో పూర్తిచేయకుంటే తర్వాత డబ్బులు చెల్లించి అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. ఆఫ్‌లైన్‌లో అప్‌డేట్ చేసుకోవాలనుకునేవారు సమీపంలోని ఆధార్ సెంటర్‌కు వెళ్లి అవసరమైన డాక్యుమెంట్స్ ఇచ్చి అప్‌డేట్ చేసుకోవచ్చు. ఇందుకు వారు రూ. 50 వరకు వసూలు చేసే అవకాశం ఉంది. అదే ఆన్‌లైన్‌లో అయితే ఉచితంగా చేసుకోవచ్చు. అదెలాగో ఇప్పుడు చూద్దాం.

ఆధార్ అప్‌డేషన్ కోసం తొలుత ఆధార్ అధికారిక వెబ్‌సైట్ https://myaadhaar.uidai.gov.in కు వెళ్లాలి. మన ఆధార్ నంబర్, క్యాప్చా నమోదు చేసి సెండ్ ఓటీపీపై క్లిక్ చేయాలి. ఆ తర్వాత మన ఫోన్ నంబరుకు వచ్చిన ఓటీపీని నమోదు చేస్తే అప్ డేషన్‌కు సైట్ సిద్ధమవుతుంది. అప్‌డేట్ డొమోగ్రాఫిక్స్ డేటా ఎంచుకుని మనం ఏమేం అప్‌డేట్ చేయాలనుకుంటున్నామో ఆ వివరాలు ఇవ్వాలి. ఆ తర్వాత ప్రొసీడ్‌పై క్లిక్ చేయాల్సి ఉంటుంది. అయితే, మనం అప్‌డేట్ చేసే సమాచారాన్ని ధ్రువీకరించే పత్రాలను అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది. నమోదు చేసిన వివరాలు సరిగ్గా ఉన్నాయో, లేదో మరోసారి చెక్ చేసుకుని ఆ తర్వాత చేంజ్ రిక్వెస్ట్‌పై క్లిక్ చేస్తే సరి. ఫామ్ సబ్మిట్ అయిపోతుంది. మార్పులు ఎంతవరకు వచ్చాయో తెలుసుకునేందుకు అప్‌డేట్ చేసినప్పుడు వచ్చిన అప్‌డేట్ అభ్యర్థన సంఖ్య (యూఆర్ఎన్)ను ఎంటర్ చేయడం ద్వారా మన అప్లికేషన్ ఏ దశలో ఉందో తెలుసుకోవచ్చు.

# అశ్విన్ దెబ్బకు ఇంగ్లండ్ ఢమాల్




ధర్మశాల: ఐదో, చివరి టెస్ట్‌లోనూ టీమిండియా ఘన విజయం సాధించింది. స్పిన్నర్ అశ్విన్ ఐదు వికెట్లు పడగొట్టడడంతో ఇన్నింగ్స్ 64 పరుగుల తేడాతో టీమిండియా ఘన విజయం సాధించింది. ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో జో రూట్(84) ఒంటరి పోరాటం మినహా.. మిగిలిన బ్యాటర్స్ నిరాశపరిచారు. దీంతో ఇంగ్లండ్ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో ఇగ్లండ్ 195 పరుగులకు కుప్పకూలింది. దీంతో టీమిండియా 4-1తో టెస్ట్ సిరీస్ కైవసం చేసుకుంది. తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 218పరుగులు చేసింది. ఓవర్‌నైట్ స్కోర్ 8వికెట్ల నష్టానికి 473పరుగులతో శనివారం తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన భారత్ మరో 14పరుగులు జతచేసి చివరి రెండు వికెట్లు కోల్పోయింది. ఇంగ్లండ్ సీనియర్ సీమర్ ఆండర్సన్ కుల్దీప్‌ను ఔట్ చేసి 700 వికెట్ల క్లబ్‌లో చేరాడు. యువ స్పిన్నర్ షోయబ్ బషీర్ రెండోసారి ఐదు వికెట్ల ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ ఏ దశలోనూ కనీస పోరాటం చేయలేదు. వందో టెస్టు ఆడుతున్న అశ్విన్ ఓపెనర్లు బెన్ డకెట్(0), జాక్ క్రాలే(2), ఓలీ పోప్(19)లను ఔట్ చేసి ఇంగ్లండ్‌ను కష్టాల్లోకి నెట్టాడు. బెయిర్‌స్టో(39)ను కుల్దీప్ ఎల్బీగా వెనక్కి పంపాడు. మరోవైపు రూట్(84) ఒంటరి పోరాటం చేశాడు. టెయిలెండర్లతో కలిసి జట్టు స్కోర్ 150 దాటించాడు. అశ్విన్ ఐదు వికెట్ల తోడు కుల్దీప్, బుమ్రా రెండేసి వికెట్లతో రాణించడంతో ఇంగ్లండ్ 218 పరుగులకే ఆలౌట్ అయింది. కుల్దీప్ యాదవ్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్', యశస్వీ జైస్వాల్ 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డులు అందుకున్నారు.

# టెస్టు క్రికెటర్లకు ఆర్థిక ప్రోత్సాహకాలు

%- భారత క్రికెట్ బోర్డు సరికొత్త పథకంముంబయి : దేశవాళీ రంజీ ట్రోఫీలో ఆడేందుకు నిరాకరించిన ఇద్దరు స్టార్ క్రికెటర్లను వార్షిక కేంద్ర కాంట్రాక్టు జాబితా నుంచి తొలగించిన భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ).. కొద్దిరోజుల్లోనే టెస్టు క్రికెటర్లకు ఆర్థిక ప్రోత్సాహకాలు అందించేందుకు సరికొత్త ప్రణాళిక తయారు చేసింది. టెస్టు క్రికెట్ ప్రాధాన్యత, టెస్టు క్రికెటర్ల శ్రమకు గుర్తింపు అందించేందుకు బీసీసీఐ ఇక నుంచి ఆర్థిక ప్రోత్సాహకాలు అందించనుంది. ఓ సీజన్లో భారత్ ఆడే మొత్తం టెస్టు మ్యాచుల్లో కనీసం 50 శాతానికి పైగా మ్యాచుల్లో ఆడిన క్రికెటర్లకు ఆర్థిక ప్రోత్సాహకాలు ఇవ్వనున్నారు. ప్రస్తుతం టెస్టు మ్యాచ్కు అందిస్తున్న మ్యాచ్ ఫీజు రూ.15 లక్షలకు ఇది అదనం. 75 శాతం కంటే ఎక్కువ టెస్టుల్లో ఆడిన క్రికెటర్లు ప్రతి టెస్టుకు రూ. 45 లక్షల చొప్పున అందుకోనుండగా, 50 శాతం కంటే ఎక్కువ మ్యాచుల్లో ప్రాతినిథ్యం వహించిన క్రికెటర్లు రూ.30 లక్షలు దక్కించుకోనున్నారు. ఇదే విధంగా బెంచ్కు పరిమితమైన ఆటగాళ్లకు సైతం గరిష్టంగా ప్రతి మ్యాచ్కు రూ.22.50 లక్షలు, రూ.15 లక్షల చొప్పున ఇవ్వనున్నట్టు బీసీసీఐ ఓ ప్రకటనలో తెలిపింది.





# ఆడు జీవితం - ది గోట్ లైఫ్..

## ఎడారిలో భయంకర పోరాటం

మాలీవుడ్ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్.. ఇటీవల ప్రభాస్ సలార్ మూవీలో వరదరాజ్ మన్నార్ గా అలరించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆయన పాన్ ఇండియా మూవీ గోట్ లైఫ్ తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. సర్వైవల్ థ్రిల్లర్ గా తెరకెక్కిన ఈ సినిమాను ఆడు జీవితం టైటిల్ తో టాలీవుడ్ ఆడియన్స్ ముందుకు రానుంది. ఈ సినిమా కోసమే అప్పట్లో సలార్ షూటింగ్ ను పోస్ట్ పోన్ కూడా చేశారు పృథ్వీరాజ్. అయితే ఆడు జీవితం మూవీకి అవార్డు విన్నింగ్ డైరెక్టర్ బ్లెస్సీ దర్శకత్వం వహిస్తున్నారు. కోలీవుడ్ హీరోయిన్ అమలాపాల్, కేఆర్ గోకుల్, జిమ్మీ జీన్ లూయిస్ తోపాటు మరికొందరు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఫేమస్ రైటర్ బెన్యామిన్ గోట్ డేస్ నవల ఆధారంగా ఈ సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదలైన ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్, ట్రైలర్ వరల్డ్ వైడ్ గా సూపర్ రెస్పాన్స్ దక్కించుకున్నాయి. తాజాగా ఆడు జీవితం మేకర్స్ క్రేజీ అప్డేట్ ఇచ్చారు. ఈ సినిమా రిలీజ్ ట్రైలర్ ను విడుదల చేశారు. పాత ట్రైలర్ సంగతి పక్కన పెడితే.. లేటెస్ట్ రిలీజ్ ట్రైలర్ మాత్రం కంప్లీట్ విజువల్ వండర్ లా అనిపిస్తోంది. లాంగ్ ఫ్రేమ్స్, క్లోజ్ ఫ్రేమ్స్ సీన్స్ మాత్రమే మేకర్స్ చూపించారు. కేవలం ట్రైలర్ లో ఒకే ఒక్క డైలాగ్‌తో మూవీపై మంచి ఫీలింగ్ కలిగించారు. పృథ్వీరాజ్ లుక్ షాకింగ్ గా ఉంది. తన కెరీర్ లోనే ఒక బెస్ట్ క్యారెక్టర్ గా నిలవనున్నట్లు అనిపిస్తోంది. పృథ్వీరాజ్ సుకుమారన్ మేకోవర్, యాక్టింగ్ ఓ రేంజ్ లో ఆకట్టుకుంటోంది. సునీల్ కేఎస్ సినిమాటోగ్రఫీ అయితే వేరే లెవల్ అని చెప్పవచ్చు. ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ సంథింగ్ డిఫరెంట్ గా ఉంది. ట్రైలర్ తో ఈ మూవీపై ఉన్న అంచనాలు మరింత పెరిగాయని సినీ ప్రియులు చెబుతున్నారు. ఆడు జీవితం కోసం పదేళ్ల పాటు చాలా పరిశోధన చేసి కష్టపడ్డ దర్శకుడు బ్లెస్సీ మంచి ఫలితాన్ని తప్పకుండా దక్కించుకుంటారని అంటున్నారు. ఈ మూవీ మార్చి 28వ తేదీన పాన్ ఇండియా రేంజ్? లో విడుదల కానుంది. మలయాళంతో పాటు తెలుగు, హిందీ, కన్నడ, తమిళం భాషల్లో రిలీజ్ అవ్వనుంది. దీంతో మేకర్స్.. ప్రమోషన్లు జోరుగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మార్చి 10వ తేదీ కొచ్చిలో మ్యూజిక్ లాంచ్ ఈవెంట్ జరగనుంది. రెహమాన్ లైవ్ పెర్ఫార్మెన్స్ ఇవ్వనున్నారు. మరి ఈ మోస్ట్ అవైటెడ్ మూవీ ఎలా ఉంటుందో చూడాలి

# రజాకార్ విడుదల ఆపాలంటూ

# తెలంగాణ హైకోర్టులో పిటిషన్




నిజాం పాలన సమయంలో, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా తెలంగాణలో హిందూ జనాభాపై రజాకార్లు చేసిన అకృత్యాలు అంతాఇంతా కాదు. రజాకార్ల ఆగడాలు, తెలంగాణ బిడ్డల బాధలు, త్యాగాలు, ఈ గడ్డ కోసం పోరాడిన వాళ్ల చరిత్ర ఆధారంగా 'రజాకార్: ది సైలెంట్ జెనోసైడ్ ఆఫ్ హైదరాబాద్' చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ చిత్రంలో బాబీ సింహా, వేదిక, అనుష్య త్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ, అనసూయ మకరంద్ దేశ్ పాండే తదితరులు నటించారు. యాటా సత్యనారాయణ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని గూడురు నారాయణరెడ్డి నిర్మించారు. ఈ నెల 15న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ, మరాఠీ భాషల్లో విడుదల కాబోతోంది. మరోవైపు ఈ చిత్రం విడుదలను నిలిపివేయాలంటూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలయింది. అసోసియేషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ (ఏపీసీఆర్) ఈ పిటిషన్ వేసింది. ఈ నెల 11న ఈ పిటిషన్ పై విచారణ జరగనుంది. ఈ సందర్భంగా ఏపీసీఆర్ కార్యదర్శి నదీమ్ ఖాన్ మాట్లాడుతూ... పౌర హక్కులను పరిరక్షించడానికి, మత సామరస్యాన్ని ప్రోత్సహించడానికే తాము పిటిషన్ వేశామని చెప్పారు. మరోవైపు దర్శక నిర్మాతలు మాట్లాడుతూ, రజాకార్ల అరాచకాలు, ఈ గడ్డ కోసం పోరాడిన వారి చరిత్ర చెప్పడానికే ఈ సినిమా తీశామని తెలిపారు.

# అందాల బేబమ్మ

# సోషల్ మీడియా షో స్టార్ట్

ఈ మధ్య కాలంలో సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్స్ కమర్షియల్ గా సక్సెస్ అవ్వాలి, స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు దక్కించుకోవాలి అంటే కచ్చితంగా అందాల ఆరబోత చేయాల్సి ఉంటుంది. అలా అందాల ఆరబోత ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేస్తేనే మంచి ఆఫర్లు వస్తాయి. ఉప్పెన సినిమాతో తెలుగు సినిమా ఇండస్ట్రీకి హీరోయిన్ గా పరిచయం అయిన ముద్దుగుమ్మ కృతి శెట్టి. ఈ అమ్మడు కెరీర్ ఆరంభం నుంచి కూడా కాస్త అందాల ప్రదర్శన కి దూరంగా ఉంటూ వస్తోంది. ఆమెను ఒక పద్దతైన అమ్మాయిగా ప్రేక్షకులు చూశారు.. తాను కూడా అలాగే ఉండాలి అనుకుంది.వరుసగా వచ్చిన ఆఫర్లు నిరాశ పరచడంతో బేబమ్మ అలియాస్ కృతి శెట్టి రెగ్యులర్ కమర్షియల్ హీరోయిన్ గా అందాల ప్రదర్శన చేయాలని నిర్ణయానికి వచ్చినట్లు ఉంది. అందుకే ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో స్కిన్ షో ఫోటోలు షేర్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఓ రేంజ్ లో అందాల ప్రదర్శణ చేస్తున్న ఈ అమ్మడు ముందు ముందు మరింతగా స్కిన్ షో చేసేందుకు సిద్ధం అన్నట్లుగా సిగ్నల్ ఇస్తుంది. తాజాగా షేర్ చేసిన ఈ ఫోటోలు కృతి అందాల షో స్టార్ట్ అన్నట్లుగా హింట్ ఇస్తున్నాయి అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఆ మధ్య బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసిన ఈ అమ్మడికి ప్రస్తుతం ఒకే ఒక సినిమా చేతిలో ఉంది. అదే శర్వా తో నటిస్తున్న సినిమా. మరో రెండు మూడు సినిమాలు చర్చల దశలో ఉన్నాయని, త్వరలోనే వాటికి సంబంధించిన ప్రకటన ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. శర్వా తో చేస్తున్న సినిమా హిట్ అయితే కృతి మళ్లీ బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయి






# మేనమామల ఆశీస్సులతో...

## తల్లి పేరిట ప్రొడక్షన్ హౌస్ ప్రారంభించిన సాయి దుర్గా తేజ్

మెగా హీరో సాయి దుర్గా తేజ్ (సాయిధరమ్ తేజ్ పేరు మార్చుకున్నారు) సినీ నిర్మాణ రంగంలోకి ప్రవేశించారు. తల్లి విజయదుర్గ పేరిట విజయదుర్గ ప్రొడక్షన్స్ సంస్థను ప్రారంభించారు. ఇది ఒక కొత్త ప్రారంభం అని సాయి దుర్గా తేజ్ సోషల్ మీడియాలో వెల్లడించారు. "మా అమ్మ పేరు మీద విజయదుర్గ ప్రొడక్షన్స్ సంస్థను స్థాపించాను. అమ్మకు ఇదొక చిన్న కానుక. మా చిరంజీవి మామయ్య, నాగబాబు మామయ్య, పవన్ కల్యాణ్ మామయ్యల ఆశీస్సులతో చిత్ర నిర్మాణ రంగంలో కాలుమోపాను. నా కెరీర్ తొలినాళ్లలో తోడ్పాటు అందించిన నిర్మాత దిల్ రాజు గారు కూడా దీవెనలు అందజేశారు. నా స్నేహితుల సహకారంతో రూపొందించిన 'సత్య' చిత్రాన్ని మా ప్రొడక్షన్ సంస్థ ద్వారా తీసుకువస్తున్నందుకు సంతోషంగా ఉంది" అని సాయి దుర్గా తేజ్ వివరించారు.